నేటి సమాజ పరిస్థితులకు దర్పణం నాటికలు

ప్రజాశక్తి - కల్చరల్

సాంఘిక నాటకాలు తీరుతెన్నులలో ఆధునికతకు తగ్గట్లుగా మార్పు చెందుతుంది. యువకులు నాటక రంగంలోకి రావడంతో నూతన ఆలోచనలతో రచనలు వెలువాడుతున్నాయి. భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో కళా పోషకుడు సారిపల్లి కొండలరావు సారథ్యంలో యువ కళా వాహిని నిర్వహణలో అక్కినేని నాగేశ్వరరావు నాటక కళా పరిషత్ నిర్వహిస్తున్న రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన నాటికల పోటీలలో భాగంగా రెండో రోజు గురువారం మూడు నాటికలు ప్రదర్శించారు. వరంగల్ జిల్లా రంగస్థల కళాకారుల ఐక్య వేదిక వరంగల్ వారిచే వడ్డేపల్లి నర్సింగ్‌రావు రాసిన కనువిప్పు నాటిక కాజీపేట తిరుమలయ్య దర్శకత్వంలో ప్రదర్శితమైంది. చైతన్య కళా భారతి కరీంనగర్ వారిచే పి వేంకటేశ్వరరావు రచించిన కథను పరమాత్ముని శివరాం నాటకీకరించిన ఖరీదైన జైళ్లను రమేష్ మంచాల దర్శకత్వంలో పండూ క్రియేషన్స్ కొప్పోలు వారిచే గోవింద రాజుల నాగేశ్వరరావు రచించిన పక్కింటి మొగుడు నాటిక బాలినేని నాగేశ్వరరావు దర్శకత్వంలో ప్రదర్శించారు. ప్రముఖ రంగస్థల నటుడు గుమ్మడి గోపాలకష్ణ, సినీ జర్నలిస్ట్ ఎస్‌వి రామారావు పాల్గొని సారిపల్లి కొండలరావు నాటక రంగానికి చేస్తున్న సేవలను అభినందించారు.

బిజెపి దేశానికే అరిష్టం

- దేశంలో మోడీ ఆటలు సాగనివ్వం : రేవంత్‌రెడ్డి
- భారత్ జోడో యాత్రకు ఏడాది పూర్తి
- సోమాజిగూడ నుంచి నెక్లెస్ రోడ్ వరకు భారీ ప్రదర్శన

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మతం, కులం పేరుతో దేశాన్ని విచ్ఛినం చేయడమే బిజెపి పంతంగా కనిపిస్తున్నదని టిపిసిసి అధ్యక్షులు, ఎంపి ఎనుముల రేవంత్‌రెడ్డి విమర్శించారు. దేశంలో మత విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయ లబ్దిపొందేందుకు నిరంతరం ప్రయత్నిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మేక్ ఇన్ ఇండియా అన్న ప్రధాని మోడీ... ఇండియా పేరునే మార్చేస్తున్నారని విమర్శించారు. దేశ సమైక్యత, సమగ్రతే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. రాజ్యాంగాన్ని, లౌకికతత్వాన్ని కాపాడేందుకు ఎఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ 'భారత్ జోడో యాత్ర' చేపట్టారని గుర్తు చేశారు. యాత్రకు గురువారంతో ఏడాది పూర్తయిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పాదయాత్రలు చేపట్టింది. హైదరాబాద్‌లోని సోమాజిగూడ నుంచి నెక్లెస్‌రోడ్‌లోని ఇందిరమ్మ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సభలో రేవంత్ మాట్లాడుతూ 2014లో ఎన్‌డిఎ అధికారంలోకి వచ్చాక దేశ ప్రజల భద్రతకు ముప్పు ఏర్పడిందన్నారు. దేశంలో దళితులకు, మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న మోడీ మాట తప్పారని ఆరోపించారు. నిరుద్యోగుల ఆత్మహత్యలు ఆపలేని పరిస్థితి నెలకొందన్నారు. 'ఇండియా కూటమి'కి భయపడే దేశం పేరు మారుస్తామంటున్నారని ఎద్దేవా చేశారు. ప్రధాని మోడీకి చేతనైతే ఇండియా కూటమిని ఎదుర్కోవాలని సవాల్ విసిరారు. పెరుగుతున్న ధరలు, మణిపూర్ పరిణామాలపై మోడీ పార్లమెంటులో చర్చించడంలేదని విమర్శించారు. కేవలం కాంగ్రెస్‌ను తిట్టడానికే ఆయన ఎక్కువ సమయం కేటాయిస్తున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ఏం చేసిందన్న మోడీకి...గుజరాత్‌లో మోడీ తిరుగుతున్న ఎయిర్ పోర్ట్ కాంగ్రెస్ నిర్మించిందేనని గుర్తు చేశారు. నిజాం నవాబుల నుంచి తెలంగాణకు విముక్తి కలిగించిందన్నారు. తెలంగాణకు స్వాతంత్ర్యం కల్పించింది కాంగ్రెస్ కాదా? అని ప్రశ్నించారు. 'విభజించు- పాలించు' అనే విధానంతో దేశాన్ని విచ్ఛిన్నం చేసే కుట్ర బిజెపి చేస్తున్నదని విమర్శించారు. కల్వకుంట్ల కుటుంబాన్ని తెలంగాణ పొలిమేరల దాకా తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. కారు ఢిల్లీకి వెళ్లి కమలంగా మారుతోందని ఎద్దేవా చేశారు. లక్ష కోట్లు దోచిన కేసీఆర్‌కు మద్దతు తెలపడంలో ఎంఐఎం ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించినందుకా కాంగ్రెస్‌ను ఓడించాలంటున్నారని అసదుద్దీన్‌ను నిలదీశారు. 17న జరిగే సభకు ఉప్పెనలా తరలివచ్చి హైదరాబాద్ నగరాన్ని కప్పేయాలని పిలుపునిచ్చారు. ర్యాలీలో ఎఐసిసి ఇన్‌ఛార్జ్ మాణిక్ రావు ఠాక్రే, సిఎల్‌పి నేత మల్లు భట్టి విక్రమార్క, మాజీ ఎంపి వి.హనుమంతరావు, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య, అంజన్‌కుమార్ యాదవ్, ఎఐసిసి కార్యదర్శులు రోహిత్ చౌదరీ, మన్సూర్ అలీఖాన్, అధికార ప్రతినిధి కృష్ణతేజ, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు సునీతారావు, కార్పొరేటర్ విజయారెడ్డి, నగర నాయకులు రోహిన్‌రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్, ఫిరోజ్‌ఖాన్, నగేష్‌ముదిరాజ్, బొల్లు కిషన్, కోట నీలిమా తదితరులు పాల్గొన్నారు.

నెక్లెస్ రోడ్డులో ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

నేటి నుంచి సంగారెడ్డిలో ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు శుక్రవారం నుంచి ఆదివారం వరకు మూడ్రోజులపాటు సంగారెడ్డిలో జరగనున్నాయి. తొలి రోజు విద్యార్థుల ప్రదర్శన, బహిరంగ సభను నిర్వహిస్తున్నారు. దీనికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ అఖిల భారత అధ్యక్షులు విపి సాను హాజరవుతారు. శనివారం రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన ప్రతినిధులతో సభ జరుగుతుంది. ఆదివారం విద్యారంగం, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి వాటి పరిష్కారానికి భవిష్యత్ పోరాటాల కార్యక్రమాలను రూపకల్పన చేస్తారు. బిఆర్ఎస్ పాలనలో విద్యారంగం సంక్షోభంలోకి కూరుకుపోయిన విషయాలతో, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పోస్టులను భర్తీ చేయకపోవడం, ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలపై చర్చిస్తారు. అద్దె భవనాల్లో గురుకులాలు, హాస్టళ్లలో విద్యార్థుల వసతి, వారు ఎదుర్కొంటున్న సమస్యలపైనా చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెచ్చిన నూతన విద్యావిధానంపై రాష్ట్ర ప్రభుత్వ వైఖరి ఎలా ఉందో చర్చిస్తారు. ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు నిర్ణయం తీసుకుంటారు.

TMT (INDIA) LIMITED

(CIN: L99999TG1976PLC002002)
Registered Office: A-28, 2nd floor, Journalist Colony, Road No.70, Jubilee Hills, Hyderabad 500033 Website:www.tmtindia.in, Email:cstmtindia@gmail.com
Telephone: 040-23204088, 23556089

ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, ఏజియం సమాచార నోటీసులో పేర్కొన్నట్లుగా వ్యాపార సమీక్షకు **టిఎంటి (ఇండియా) లిమిటెడ్** యొక్క సభ్యుల 46వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజియం), **శనివారం, 30 సెప్టెంబర్, 2023న మ.3.00గం.లకు** ఎ-28, 2వ అంతస్తు, జర్నలిస్టు కాలనీ, రోడ్ నెం.70, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500033 వద్ద నిర్వహించబడుతుంది. ఆ.సం.2022/2023 వార్షిక రిపోర్టుతోపాటు నోటీసును సభ్యులకు వాటి ఫిజికల్ కాపీలను కోరిన వారికి పోస్టు చేయడమైనది మరియు ఇతరు ఎలక్ట్రానిక్ విధానంచే పంపబడినవి.

ఇందుమూలంగా కూడా ప్రకటన ఇవ్వడమేమనగా, కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 91 యొక్క నియమాలు మరియు దాని క్రింది వర్తించు రూల్స్ అనుసరించి, 46వ ఏజియం నిమిత్తం కంపెనీ యొక్క సభ్యుల రిజిస్టర్ మరియు వాటా బదిలీ పుస్తకాలు ఆదివారం, 24 సెప్టెంబర్, 2023 నుండి శనివారం, 30 సెప్టెంబర్, 2023 వరకు (రెండు రోజులతోసహా) ముగిసియుంటాయి.

దయచేసి గమనించండి, కంపెనీ యొక్క వార్షిక రిపోర్టు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.tmtindia.in పై అందుబాటులో వుంటుంది మరియు ప్రస్తుత ఏజిఎం తేది వరకు అన్ని పని దినముల్లో కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీసు వద్ద కూడా ఉ.10:00గం.ల నుండి మ.12:30గం.ల కాలవ్యవధిలో పరిశీలించుకొనుట కొరకు కూడా అందుబాటులో ఉంటాయి.

ఇ-ఓటింగ్:

కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 108 మరియు దాని క్రింది వర్తించు రూల్స్ అనుసరించి, నోటీసులో ఇచ్చిన తీర్మానాలన్నింటిపై ఎలక్ట్రానిక్ విధానం (రిమోట్ ఇ-ఓటింగ్) ద్వారా వారి ఓటువేయుటకు సదుపాయంను సభ్యులకు కంపెనీ సమకూర్చుతుంది. న్యాయమైన మరియు పారదర్శక విధానంలో చట్టం అనుసరించి, రిమోట్ ఇ-ఓటింగ్ ప్రక్రియ నిర్వహించుట కొరకు స్క్రుటినైజర్‌గా శ్రీ మోహిత్ గుర్జార్, ప్రాక్టీసింగ్ కంపెనీ సెక్రటరీని బోర్డు నియమించింది. కంపెనీల చట్టం, 2013 యొక్క నియమాలు మరియు రూల్స్ అనుసరించి, ఈ విషయంలో వివరాలు దిగువ ఇవ్వబడినవి :

1 కంపెనీయొక్క 46వ ఏజియం నోటీసు మరియు వార్షిక రిపోర్టును 01 సెప్టెంబర్, 2023నాటికి వాటాలను కలిగియున్న సభ్యులందరికీ పంపించింది. సమాచారం నిమిత్తం కంపెనీ/ ఆర్‌టిఏతో వారి ఇమెయిల్ ఐడిలు నమోదు చేసుకున్న సభ్యులకు ఇమెయిల్‌చే వాటిని పంపబడును.
2 రిమోట్ ఇ-ఓటింగ్ ప్రారంభ తేదీ& సమయం: బుధవారం, 27 సెప్టెంబర్, 2023న ఉ.9.00గం.లు (భా.కా.ప్ర).
3 రిమోట్ ఇ-ఓటింగ్ ముగింపు తేదీ& సమయం:శుక్రవారం, 29 సెప్టెంబర్, 2023న సా.5గం.లు (భా.కా.ప్ర).
4 రిమోట్ ఇ-ఓటింగ్ కొరకు కటాఫ్ తేదీ: శనివారం, 23 సెప్టెంబర్, 2023
5 ఎవరైతే వాటాలు కలిగియున్న మరియు ఏజియం యొక్క నోటీసు పంపబడిన తరువాత కంపెనీ యొక్క సభ్యుడైన మరియు కటాఫ్ తేదీ నాటికి వాటాలు కలిగియున్న ఎవరైనా వ్యక్తి, వార్షిక రిపోర్టులో అందుబాటులోగల మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్‌పై అందుబాటులోవున్న ఇ-ఓటింగ్ సూచనలను పరిశీలించవచ్చును. అయితే, ఇ-ఓటింగ్ కొరకు సిడిఎస్‌ఎల్‌తో ఇప్పటికే రిజిస్టరై వుంటే, అప్పుడు ఓటువేయుట కొరకు ప్రస్తుతమున్న యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను వుపయోగించుకోవచ్చును.
6 సభ్యులు గమనించగలరు :
   1. ఎలక్ట్రానిక్ విధానం ద్వారా రిమోట్ ఇ-ఓటింగ్ సిడిఎస్‌ఎల్‌చే శుక్రవారం, 29 సెప్టెంబర్, 2023న భా.కా.ప్ర.సా.5.00 గం.ల తరువాత అనుమతించబడదు.
   2. సభ్యులచే తీర్మానంపై ఒకసారి ఓటువేయబడినచో, దానిని మార్చుటకు అనుతించబడదు.
   3. రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా వారి ఓటును వినియోగించుకోని సభ్యుల కొరకు ఏజియం వద్ద పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్ కొరు సదుపాయం అందుబాటులో ఉంటుంది.
   4. ఏజియంకు ముందు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా వారి ఓటు వినియోగించుకున్న ఎవరైనా సభ్యులు ఏజియంనకు కూడాను హాజరవవచ్చును కాని తిరిగి ఓటుకు అనుమతించబడదు.
   7. రిమోట్ ఇ-ఓటింగ్ కొరకు విధానంతోపాటు ఏజియం యొక్క నోటీసు, నిర్దీత విధానం ద్వారా సభ్యులందరికీ పంపించబడినది & అది కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.tmtindia.in పై కూడా అందుబాటులో ఉంది.
   8. రిమోట్ ఇ-ఓటింగ్‌కు సంబంధించిన ఏవేని విచారణలు/ సమస్యల కొరకు, సభ్యులు, కంపెనీ రిజిస్టర్డు ఆఫీసు: ఎ-28, 2వ అంతస్తు, జర్నలిస్టు కాలనీ, రోడ్ నెం.70, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500033 వద్ద శ్రీ. ఏవి రమణ మూర్తి, కంపెనీ యొక్క సిఎఫ్ఓ వారిని సంప్రదించవచ్చును. మొబైల్: 9032743926, ఇమెయిల్: cstmtindia@gmail.com.

తదుపరి, రిమోట్ ఇ-ఓటింగ్‌కు సంబంధించిన ఏవేని విచారణలు లేదా సమస్యలకు సంబంధించి సభ్యులు helpdesk.evoting@cdslindia.com వారికి ఇమెయిల్ వ్రాయవచ్చును.

For TMT(INDIA) LIMITED
Sd/-
TUMBALAMGOOTY VEERA PRASAD
Managing Director
(DIN:01557951)

Place: HYDERABAD
Date : 07-09-2023

పిల్లర్ గుంతలో పడి.. ఇద్దరు చిన్నారుల మృతి

- పుట్టిన రోజునాడే విషాదం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

బుడిబుడి అడుగులతో అప్పటి వరకు అలరించిన ఇద్దరు చిన్నారులు ఇంటి నిర్మాణం కోసం తీసిన గుంతలో పడి మృతి చెందిన ఘటన నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండలం ఇత్వార్‌పేట్ గ్రామంలో గురువారం జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. ఉదయం ఇంటి నుంచి ఆడుకోవడానికి వెళ్లిన నిశాంత్ చరణ్ (4), మెట్టు నాస్తిక్ (5) ప్రమాదవశాత్తు ఓ భవన నిర్మాణం కోసం తీసిన పిల్లర్ గుంతలో పడ్డారు. ఉదయం ఆడుకోవడానికి వెళ్లిన తమ పిల్లలు ఇంకా రాలేదని తల్లిదండ్రులు వెతకగా అప్పటికే గుంతలో నిర్జీవంగా నీటిపై తేలియాడుతూ కనిపించారు. నిశాంత్ చరణ్ తండ్రి శ్రీకాంత్‌కు ఇత్వార్‌పేట గ్రామంలో ట్రాక్టర్ డ్రైవర్ ఉద్యోగం రావడంతో కొన్ని రోజుల క్రితమే చిట్టాపూర్ గ్రామం నుంచి ఇత్వార్‌పేట్‌కు వచ్చారు. గురువారం నిశాంత్ చరణ్ పుట్టినరోజు. పుట్టిన రోజు నాడే చనిపోవడంతో తల్లిదండ్రుల రోదనలతో గ్రామం అంతా విషాధ ఛాయలు అలుముకున్నాయి. 15 రోజుల కిందట గ్రామ అభివృద్ధి కమిటీ భవన నిర్మాణం కోసం గుంతలు తీసి.. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే ప్రమాదం జరిగిందంటూ గ్రామస్తులు ఆందోళన చేశారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పరిశీలించారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు బాల్కొండ ఎస్ఐ కె గోపి తెలిపారు. మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. చిన్నారుల ఒక్కో కుటుంబానికి రూ.50 వేల చొప్పున వ్యక్తిగతంగా ఆర్థిక సాయం ప్రకటించారు.

చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే సహించేది లేదు

- వరంగల్ సిపి రంగనాథ్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే సహించేది లేదని వరంగల్ పోలీసు కమిషనర్ ఎవి రంగనాథ్ హెచ్చరించారు. హన్మకొండ కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులను ఉద్దేశించి సిపి మాట్లాడారు. చట్టాన్ని చేతిలోకి తీసుకుంటే ఊరుకోబోమని ముందే హెచ్చరించినప్పటికీ విద్యార్థులు పట్టించుకోలేదని అన్నారు. కెయు విసి కళ్లలో ఆనందం చూసేందుకు తాను గన్‌పెట్టి బెదిరించానని కెయు విద్యార్థులు ఆరోపిస్తున్నారని తెలిపారు. తానే దగ్గరుండి కొట్టానని చెబుతున్నారని, తనపై వచ్చిన ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. కొంతమంది ఎబివిపి విద్యార్థులు విసి చాంబర్ డోర్ పగలగొట్టి, కంప్యూటర్లు ధ్వంసం చేశారని, ఈ విద్యార్థులే ఫిబ్రవరి 28న బైరి నరేష్‌పై దాడి చేసినట్టు తెలిపారు. వైద్య పరీక్షల బోగస్ సర్టిఫికెట్లు పెట్టారని ఆరోపించారు. పాత గాయాలు చూపించి తమను పోలీసులు కొట్టారని మెజిస్ట్రేట్ ముందు కూడా చెప్పారన్నారు. ఇలాంటి ఆరోపణలు తమకు కొత్తకాదని, కెయులో చాలా సంఘాలు ఉన్నా కొందరే ఇలా చేశారని, కెయులో తప్పులు జరిగితే చట్టం, కోర్టులు పోరాడవచ్చు కానీ చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే ఎలా అని ప్రశ్నించారు. వర్సిటీ విసి రమేష్ మాట్లాడుతూ.. కెయు పిహెచ్‌డి కేటగిరి-2 అడ్మిషన్‌లలో ఎలాంటి అవకతవకలు జరగలేదని, ప్రక్రియంతా పారదర్శకంగానే కొనసాగించామని తెలిపారు. నిబంధనలకు అనుగుణంగా ప్రతిభ ఉన్నవారికే సీట్లు కేటాయించామని, కులం, మతంతో సంబంధం లేదని స్పష్టం చేశారు. అక్రమ మార్గంలో పిహెచ్‌డి అడ్మిషన్లు పొందేందుకే ఇలా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

మహారాజశ్రీ పెద్దాపురం 7వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
I.A.No. 413/2022 (Or.39 Rule 1&2)
O.S.No. 77/2022

వాది: ముత్యాల దొరబ్బాయి వగైరా
ప్రతివాదులు:
పంతం వెంకటేశ్వరరావు అనే నానాజీ వగైరా
3వ ప్రతివాది: రాయపురెడ్డి సూరిబాబు, తండ్రి: సత్యనారాయణ, ప్లాట్ నెం. G-2, స్వాతి అపార్ట్మెంట్, లక్ష్మిగాయత్రి Enclave, Near MNRPG College, ప్రగతి నగర్, భాగ్యనగర్ కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్.

పై నెంబరు దావాలోను మరియు పై నెంబరు పిటీషనులోను మీకు ఎన్నిమార్లు సమన్లు మరియు నోటీసులు పంపిననూ మీరు దావా సంగతులు కాలయాపన చేయు ఉద్దేశ్యముతో తీసుకొనకుండా త్రిప్పివేయుచున్నారు. పై నెంబరు దావా మరియు పిటీషను శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం ది. 29-09-2023 సం॥రం తేదీకి వాయిదా అయి ఉన్నది. కాబట్టి మీరు **ది.29-09-2023 సం॥రం తేదీన ఉదయం గం॥10:30 ల లగాయతు స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజై మీ వాదనను తెలుపుకోవలయును.** లేని ఎడల మీ పరోక్షమున విచారించి తీర్మానము చేయుదురని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

పయిడిపల్లి నారాయణ మూర్తి
అడ్వకేట్, పెద్దాపురం, కాకినాడ జిల్లా,
ఆంధ్రప్రదేశ్. సెల్: 99491 32087

అత్తాపూర్‌లో 'కంట్రీ చికెన్ కో' అవుట్‌లెట్ ఏర్పాటు

- ప్రారంభించిన మంత్రి హరీష్ రావు

హైదరాబాద్ : అత్యంత ప్రీమియం కంట్రీ చికెన్ బ్రాండ్ 'కంట్రీ చికెన్ కో' ఐదో అవుట్‌లెట్‌ను అత్తాపూర్‌లో గురువారం మంత్రి టి హరీష్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ.. నాటుకోడి ఆరోగ్యకరమన్నారు. రుచిలో నాటు కోడికి మించినది లేదన్నారు. ఈ కంట్రీ చికెన్ బ్రాండ్ మరింతగా విస్తరించాలని సూచించారు. నాటు కోడి పట్టణాల్లో దొరకడం కష్టమైపోతున్న తరుణంలో అవుట్‌లెట్లను ప్రారంభించడం సంతోషకరమని రాజేంద్రనగర్ ఎంఎల్ఎ టి ప్రకాష్ గౌడ్ అన్నారు. ఈ ప్రారంభోత్సవంలో కంట్రీ చికెన్ ఫౌండర్, సిఇఒ జి సాయికేష్ గౌడ్, కో-ఫౌండర్ సిఒఒ మహ్మద్ సమీ ఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

దళితులపై దాడులు అమానుషం

- దాడి చేసిన అగ్రవర్ణాలపై చర్యలు తీసుకోవాలి
- కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్‌వెస్లీ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

నగరానికి కూత వేటు దూరంలో ఉన్న వట్టినాగులపల్లిలోని దళితులపై అగ్రవర్ణాలు దాడులు చేయడం దారుణమని కులవివక్ష వ్యతిరేక పోరాట సమితి (కెవిపిఎస్) రాష్ట్ర అధ్యక్షులు జాన్‌వెస్లీ విమర్శించారు. గురువారం రంగారెడ్డి జిల్లా గండిపేట్ మండలం వట్టినాగులపల్లిలో బొడ్రాయి పండుగ సందర్భంగా దళితులపై దాడులు జరిగాయి. ఈ ఘటనా స్థలాన్ని సిపిఎం, కెవిపిఎస్, ప్రజా సంఘాల నాయకులు సందర్శించి పరిశీలించారు. అనంతరం దళితులతో సమావేశమై దాడి జరిగిన విషయంపై ఆరా తీశారు. ఈ సందర్భంగా జాన్‌వెస్లీ మాట్లాడుతూ.. రాష్ట్రంలో దళితులపై దాడులు ఎక్కడ జరగటం లేదని చెబుతున్న సిఎం కెసిఆర్‌కు నగరానికి కూతవేటు దూరంలో ఉన్న గ్రామంలో దాడులు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో కులదురహంకార దాడులు జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. దళితులకు ఎలాంటి రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బోనాలు, బొడ్రాయి వేడుకల్లో కులవివక్ష చూపడం దారుణమన్నారు. దళితులపై దాడులు చేసిన అగ్రవర్ణాలపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, పోలీసులు వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో దళితులను ఏకం చేసి అఖిల పక్షం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. దళితులు ఎలాంటి నిర్ణయం తీసుకున్న వారికి అండగా ఉంటామని హమీ ఇచ్చారు. కార్యక్రమంల్లో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు డి. జగదీష్, మండల కన్వీనర్ రుద్రకుమార్, కమిటీ సభ్యులు ప్రవీణ్‌కుమార్, ఎం. అశోక్, లక్ష్మణ్, కుమార్‌గౌడ్, రాజు, ప్రసాద్, దాడిలో గాయపడిన వారి కుటుంబ సభ్యులు, దళితులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

EYANTRA VENTURES LIMITED

(Formerly known as Punit Commercials Limited)
CIN: L72100TG1984PLC167149
Registered Office: 201,1st Floor, SM Reddy Complex, Image Garden Road Cyber Hills Colony, VIP Hills, Madhapur, Telangana - 500081
Ph. No: +91 -7702974403,
E mail: support@eyantraventures.com, **Website**:www.eyantraventures.com

38వ వార్షిక సర్వసభ్య సమావేశం, బుక్ క్లోజర్ మరియు రిమోట్ ఇ ఓటింగ్ సమాచార నోటీసు

ఇయంత్ర వెంచర్స్ లిమిటెడ్ (గతంలో పునీత్ కమర్షియల్స్ లిమిటెడ్‌గా తెలిసినది) యొక్క సభ్యుల 38వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఎజిఎమ్) శనివారం, 30 సెప్టెంబర్, 2023న సా.4.00గం.లకు వీడియో కాన్ఫరెన్సింగ్ (విసి) ఇతర ఆడియో విజువల్ పద్ధతుల (ఓఏవిఎమ్) ద్వారా నిర్వహించబడునని ఈ నోటీసు ద్వారా తెలియచేయటమైనది.

వర్తించే నియమాలను అనుసరించి వీసి/ఓఏవిఎం ద్వారా ఇజిఎం నిర్వహించబడును. సర్క్యులర్ నెం.14/2020 తేదీ 08 ఏప్రిల్/2020, 17/2020 తేదీ ఏప్రిల్ 13,2020, 20/2020 తేదీ మే 05, 2020, 22/2020 తేదీ 15 జూన్, 2020, 33/2020 తేదీ 28 సెప్టెంబర్, 2020, 39/2020 తేదీ 31 డిసెంబర్, 2020, 02/2021 తేదీ 13 జనవరి, 2021, 10/2021 తేదీ 23 జూన్, 2021,20/2021, తేది 08 డిసెంబర్, 2021 మరియు 11/2022, తేదీ డిసెంబర్ 08, 2022 (ఉమ్మడిగా 'ఎంసిఎ సర్క్యులర్‌లు'గా పేర్కొనబడును)తో పాటు సెబీ సర్క్యులర్ నెం.SEBI/HO/CFD/CMD1/CIR/P/2020/79 తేదీ మే 12, 2020, SEBI/HO/CFD/CMD2/CIR/P/2021/11 తేదీ జనవరి 15, 2021, SEBI/HO/CFD/CMD2/CIR/P/2022/62 తేది 13 మే, 2022 మరియు SEBI/HO/CFD/PoD-2/P/CIR/2023/4 తేది 5 జనవరి 2023 (ఇకమీదట సెబీ సర్క్యులర్లుగా పేర్కొనబడును). ఇజిఎంకు సభ్యుల భౌతిక హాజరు తప్పనిసరి కాదు. VC/OAVM ద్వారా ఇజిఎంకు హాజరు కాదలచుకున్న సభ్యులు ఇజిఎం నోటీసులో పొందుపర్చిన విధివిధానాలను అనుసరించాల్సి వుంటుంది.

పైన పేర్కొన్న సర్క్యులర్‌లలోని నియమ నిబంధనల మేరకు ఇజిఎం నోటీసు యొక్క ఎలక్ట్రానిక్ కాపీలను కంపెనీ, రిజిస్ట్రార్, షేర్‌ట్రాన్స్‌ఫర్ ఏజెంట్/డిపాజిటరీ పార్టిసిపెంట్స్ వద్ద తమ ఇ-మెయిల్ చిరునామాలను నమోదు చేసుకున్న సభ్యులందరికీ పంపే ప్రక్రియ 07.09.2023 నాటికి పూర్తయింది. అందువలన, ఇజిఎం నోటీసు యొక్క భౌతిక కాపీలు డిస్పాచ్ చేయబడలేదు. ఈ పత్రాలు కంపెనీ వెబ్‌సైట్: www.eyantraventures.com లో మరియు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్‌అనగా బిఎస్ఇ లిమిటెడ్ www.bseindia.com లో మరియు సిడిఎస్‌ఎల్ వెబ్‌సైట్ (రిమోట్ ఇ-ఓటింగ్ వసతిని కల్పించుటకు ఏజెనీ) :www.evotingindia.com లో కూడా అందుబాటులో వున్నాయి.

కంపెనీల చట్టం 203లోని సెక్షన్ 91 ప్రకారం, వార్షిక సాధారణ సమావేశం నిమిత్తం కంపెనీ సభ్యుల రిజిస్టర్ మరియు షేర్ బదిలీ పుస్తకాలు 24.09.2023 నుండి 30.09.2023 వరకు (రెండు రోజులు కలుపుకొని) మూసివేయబడతాయి.

కంపెనీల చట్టంలోని సెక్షన్ 108తోపాటు సమయానుకూలంగా సవరించబడిన కంపెనీస్ (మేనేజ్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్) రూల్స్ 2014లోని రూల్ 20 మరియు సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైయిర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 44 ప్రకారం సిడిఎస్‌ఎల్ అందించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ సిస్టమ్ ("ఇ-ఓటింగ్")ని ఉపయోగించి ఎజిఎమ్‌ని సమావేశపరిచే నోటీసులో పేర్కొన్న విధంగా సభ్యులు తమ ఇ-ఓట్లను అన్ని తీర్మానాలపై వేయడానికి సదుపాయం కల్పించారు. సభ్యుల ఓటింగ్ హక్కులు సెప్టెంబర్ 23 2023 ("కట్-ఆఫ్ తేదీ") నాటికి కంపెనీ యొక్క పెయిడ్-అప్ ఈక్విటీ షేర్ క్యాపిటల్‌లో వారు కలిగి ఉన్న ఈక్విటీ షేర్లకు అనులోమానుపాతంలో ఉండాలి. అని సభ్యులకు తెలియజేసారు

సభ్యులకు ఇందుమూలముగా తెలియచేయునది ఏమనగా...

1. ఎజిఎం నోటీసులో పొందుపర్చిన వ్యాపార లావాదేవీలు ఎజిఎంలో రిమోట్ ఇ-ఓటింగ్ సిస్టమ్స్ ద్వారా ఎలక్ట్రానిక్ పద్ధతిలో నిర్వహించటం జరుగుతుంది.
2 రిమోట్ ఇ-ఓటింగ్ బుధవారం, 27 సెప్టెంబర్, 2023, ఉ.9-00 గం.కు ఐఎస్టీకి నుండి ప్రారంభమై శుక్రవారం, 29 సెప్టెంబర్, 2023 సా.5.00 గం.కు ముగుస్తుంది. ఒక్కసారి తీర్మానంపై సభ్యులు ఓటు వేసిన తరువాత, దానిని మార్పు చేసుకునేందుకు అనుమతించబడరన్న విషయాన్ని సభ్యులు గమనించాలి.
3. సిడిఎస్‌ఎల్‌చే రిమోట్ ఇఓటింగ్ మోడ్యుల్ 29.09.2023న సా.5.00గం.ల తరువాత నిలిపివేయబడును.
4. ఎజిఎం సమయంలో ఇ ఓటింగ్ కొరకు వసతి అందుబాటులో ఉండును మరియు అటి సభ్యులు, వీసి ద్వారా ఎజిఎంలో పాల్గొంటున్న మరియు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా తీర్మానాలపై వారి ఓటును వేయని మరియు అలా చేయుట నుండి నిషేదించబడినవారికి ఇజిఎం సమయంలో ఓటును పొందుటకు అర్హులు. ఎజిఎంకుముందు రిమోట్ ఇఓటింగ్‌చే వారి ఓటును వినియోగించన సభ్యులు ఎజిఎంలో పాల్గొనవచ్చు/ హాజరు కావచ్చును కానీ మళ్లీ ఓటుకు అనుమతి ఉండదు.
5. డిమేటిరియలైజ్డ్ రూపంలో షేర్లుకలిగి వున్న సభ్యులు, ఇ-మెయిల్ అడ్రస్‌లు నమోదు చేసుకోని సభ్యులకు రిమోట్ ఇ-ఓటింగ్ సౌకర్యాన్ని వినియోగించుకునే పద్ధతి ఎజిఎం నోటీసులో పేర్కొనబడినది.
6. సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్స్ వద్ద ఇ-మెయిల్ అడ్రస్‌లు నమోదు చేసుకోని సభ్యులు ఎజిఎం నోటీసు కాపీలును స్వీకరించుటకు కంపెనీ'స్ రిజిస్ట్రార్/ షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్, లింక్‌ఇన్‌టైమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ rnt.helpdesk@linkintime.co.in లో వారి ఇ-మెయిల్ అడ్రస్‌లను అప్‌డేట్ చేసుకోవాల్సిందిగా సూచించబడు తున్నారు.

న్యాయమైన & పారదర్శక పద్ధతిలో ఇజిఎం వద్ద రిమోట్ ఇ-ఓటింగ్ ప్రక్రియ మరియు ఓటింగ్‌ను పర్యవేక్షించుటకు స్క్రూటినైజర్‌గా మెసర్స్ వివేక్ సురానా అండ్ అసోసియేట్స్, ప్రాక్టీసింగ్ కంపెనీ సెక్రటరీస్ (ఐసిఎస్ఐ మెంబర్‌షిప్ నెం.ఏసిఎస్24531) వారిని కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లు నియమించారు. స్క్రూటినైజర్ నివేదికతోపాటు ఇజిఎం ఓటింగ్ ఫలితాలను సమావేశం ముగిసిన 48 గంటలలోగా కంపెనీ వెబ్‌సైట్: www.eyantraventures.com లో ప్రదర్శించటంతో పాటు స్టాక్‌ఎక్స్ఛేంజ్‌కు కూడా తెలియచేయబడతాయి.

ఎవరైనా వ్యక్తి కంపెనీ ఇజిఎం నోటీసు పంపిన తరువాత కటాఫ్ తేదీకి ముందు కంపెనీ షేర్లను కొనుగోలు చేసి కంపెని సభ్యుడిగా మారితే అటువంటి వారు helpdesk.evoting@cdslindia.com వద్ద అభ్యర్థను పంపించుట ద్వారా లాగిన్ ఐడి& పాస్‌వర్డ్‌ను పొందవచ్చును. అయితే రిమోట ఇ-ఓటింగ్ కోసం సిడిఎస్‌ఎల్‌తో ఇప్పటికే తమ వివరాలను నమోదు చేసుకున్న సభ్యుడు తమ వద్ద వుండే యూజర్‌ఐడి& పాస్‌వర్డ్‌ను ఉపయోగించి ఓటును వేయవచ్చును.

ఇ-ఓటింగ్‌కు సంబంధించిన సందేహాలు ఏవైనా వుంటే www.evotingindia.com లో హెల్ప్ సెక్షన్‌లో వుండే తరచు అడిగే ప్రశ్నలు (ఎఫ్ఎక్యూలు) సందర్శించవచ్చు లేదా helpdesk.evoting@cdslindia.com ద్వారా ఇ-మెయిల్ పంపవచ్చు లేదా 1800 225 533 పై కాల్ చేయవచ్చు లేదా సంప్రదించండి: శ్రీ రాకేష్ దాల్వీ, సినియర్ మేనేజర్ (సిడిఎస్‌ఎల్), సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్, ఏ వింగ్, 25వ ఫ్లోర్, మారథాన్ ఫ్యూచరెక్స్, మఫత్‌లాల్ మిల్ కాంపౌండ్స్, ఎన్ ఎం జోషి మార్గ్, లోయర్ పరేల్ (ఈస్ట్), ముంబయి 400013.

By Order of the Board
For Eyantra Ventures Limited
Sd/-
Priyanka Gattani
Company Secretary & Compliance Officer

Place : Hyderabad
Date : 07-09-2023

RAVILEELA GRANITES LIMITED

Office:H. No. 6-3-668/10/35 Durganagar Colony, Punjagutta,Hyderabad-500082, India
CIN: L14102TG1990PLC011909
Website: www.ravileelagranites.co; E-mail: psr@ravileelagranites.com

33వ వార్షిక సర్వసభ్య సమావేశం, పుస్తక ముగింపు మరియు ఇ-ఓటింగ్ సమాచార ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా,

1) జారీచేసిన జనరల్ సర్క్యులర్‌తో చదవగల సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (సెబీ) (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 మరియు కంపెనీల చట్టం, 2013లోని అన్ని వర్తించు నియమాలు మరియు దానిలోపేర్కొన్న రూల్స్‌ను అనుసరించి, వీడియో కాన్ఫరెన్సింగ్ (వీసి)/ ఇతర ఆడియో విజువల్ మీన్స్ (ఓఏవిఎం) ద్వారా కంపెనీ యొక్క సభ్యుల **33వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజిఎం)** శనివారం, 30 సెప్టెంబర్, 2023న మ.12.00గం.లకు నిర్వహించబడును.
2) ఎంసిఏ సర్క్యులర్స్ మరియు సెబీ సర్క్యులర్ తేది.12 మే, 2020ను అనుసరించి, వార్షిక రిపోర్టు 2022-23తోసహా ఏజిఎం నోటీసును కంపెనీ/ డిపాజిటరీలతో వారి ఇమెయిల్ అడ్రస్‌లను నమోదుచేసిన సభ్యులకు ఎలక్ట్రానిక్ విధానం ద్వారా మాత్రమే పంపబడును. అవి కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.ravileelagranites.co అందుబాటులో ఉండును.
3) భౌతిక రూపంలో వాటాలను కలిగియున్న సభ్యులు కంపెనీ యొక్క రిజిస్ట్రార్ అండ్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ వద్ద info@aarthiconsultants.com ఇమెయిల్ పంపించుట ద్వారా వారి ఇమెయిల్ అడ్రెసెస్, పేరు మరియు నివాసిత చిరునామా మరియు ఆర్తీ కన్సల్టెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్, 1-2-285, దోమల్‌గూడ, హైదారబాద్-500029, తెలంగాణ, ఇండియా చిరునామా వద్ద లేఖను పంపించుటచే అప్‌డేట్ చేసుకోవాలి.
4) కటాఫ్ తేది 23 సెప్టెంబర్, 2023 నాటికి ఫిజికల్ రూపంలో లేదా డిమేటిరియలైజ్డ్ రూపంలో వాటాలను కలిగియున్న సభ్యులు ఏజిఎం (రిమోట్ ఇ-ఓటింగ్) వేదిక కాకుండా ఇతర ప్రదేశం నుండి సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ లిమిటెడ్ (సిడిఎస్‌ఎల్) యొక్క ఎలక్ట్రానిక్ ఓటింగ్ సిస్టంచే 33వ ఏజిఎం నోటీసులోపేర్కొన్న వ్యాపార నిర్వహణ ఎలక్ట్రానికల్లీ నిర్వహించబడును.అందరు సభ్యులు గమనించాల్సిందేమనగా:

ఎ. రిమోట్ ఇ-ఓటింగ్ ప్రారంభం: **బుధవారం, 27.09.2023న (ఉ.9.00గం.లకు ఐఎస్టీకి)**
బి. రిమోట్ ఇ-ఓటింగ్ ముగింపు: **శుక్రవారం, 29.09.2023న (సా.5.00గం.లకు ఐఎస్టీకి)**
సి. ఏజిఎం వద్ద లేదా ఎలక్ట్రానిక్ విధానంచేచే ఓటు అర్హతను నిర్ణయించుటకు కటాఫ్ తేది: 23 సెప్టెంబర్, 2023;

5. కటాఫ్ తేది 23.09.2023 నాటికి వాటాలు కలిగియున్న సభ్యులు, ఎవరైతే వాటాలు కలిగియున్న మరియు నోటీసు పంపబడిన తరువాత కంపెనీ యొక్క సభ్యుడైన వ్యక్తులు heipdesk.evoting@cdslindia.com వద్ద అభ్యర్థన పంపించుట ద్వారా లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందవచ్చును లేదా సంప్రదించండి: 2272-5040 లేదా టోల్‌ఫ్రీ నెం.**1800-200-5533.** అయితే, రిమోట్ ఇఓటింగ్ కోసం సిడిఎస్‌ఎల్‌చే ఇదివరకు నమోదుచేసిన సభ్యులు వారి ఓటును వినియోగించుటకు ప్రస్తుతమున్న యూజర్ ఐడి & పాస్‌వర్డ్‌ను ఉపయోగించవచ్చు.

(6) సభ్యులు గమనించాల్సిందేమనగా:
(ఎ) 29.09.2023న సా.5.00గంల తరువాత సిడిఎస్‌ఎల్‌చే రిమోట్ ఇ-ఓటింగ్ మాడ్యూల్ నిలిపివేయబడును మరియు ఒక్కసారి తీర్మానంపై ఓటును వినియోగించిన సభ్యులు ఆ తరువాత అతను/ఆమె మార్చుటకు అనుమతి ఉండదు.
(బి) ఏజియంకు ముందు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా వారి ఓటు వేసిన ఎవరైనా సభ్యులు ఏజియంకు హాజరవవచ్చును కూడా కాని తిరిగి వారి ఓటు వేయుటకు అనుమతించబడరు.
(డి) కటాఫ్ తేది నాటికి ఎవరి పేరైతే రిజిస్ట్రార్ ఆఫ్ మెంబర్ లేదా డిపాజిటరీస్‌చే నిర్వహించబడుచున్న బెనెఫిషల్ ఓనర్స్ యొక్క రిజిస్టర్‌లో ఎవరి పేరైతే, రికార్డుచేయడినదో అట్టి వ్యక్తి మాత్రమే రిమోట్ ఇ-ఓటింగ్ సదుపాయం అదే విధంగా బ్యాలెట్ పేపర్ ద్వారా ఏజియం వద్ద ఓటింగ్ సదుపాయం పొందుటకు అనుమతించబడుదురు.
(7) ఏజియం నోటీసు రియు వార్షిక రిపోర్టు కంపెనీ యొక్క వాటాదారులకు/ సభ్యులకు 06.09.2023న పంపబడినది మరియు కంప యొక్క వెబ్‌సైట్: www.ravileelagranites.co నందు అందుబాటులో ఉంటుంది.
(8) ఇ-ఓటింగ్‌కు సంబంధించిన ఏవేని సందేహాలు లేదా సమస్యల విషయంలో, మీరు తరుచుగా అడిగిన ప్రశ్నలు (ఎఫ్ఎక్యూలు) మరియు www.evotingindia.com యొక్క డౌన్‌లోడ్స్ సెక్షన్ వద్ద అందుబాటులోగ వాటాదారుల కొరకు ఇ-ఓటింగ్ యూజర్ మాన్యువల్‌ను పరిశీలించవచ్చును లేదా helpdesk.evoting@cdslindia.com కు ఇమెయిల్ వ్రాయవచ్చును.
(9) కంపెనీ యొక్క సభ్యుల రిజిస్టర్ మరియు వాటా బదిలీ పుస్తకాలు 25 సెప్టెంబర్, 2023 నుండి 30 సెప్టెంబర్, 2023 వరకు మూపియుండును.

By for and on behalf of the Board
For Ravileela Granites Limited
Sd/-
Parvatha Samantha Reddy
Wholetime Director CFO

Place : Hyderabad
Date :07-09-2023

గచ్చిబౌలిలో అలుక్ హోమ్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ప్రారంభం

హైదరాబాద్ : అల్యూమినియం కిటికీలు, తలుపుల డిజైన్, తయారీలో ఉన్న అలూక్ గ్రూపు తన 'అలుక్ హోమ్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్'ను గచ్చిబౌలిలో ఏర్పాటు చేసింది. గురువారం దీనిని ఫాసెట్ ఫాసెడ్ కన్సల్టెన్సీకి చెందిన నితిన్ భాటియా ప్రారంభించారు. తమ సంస్థ అల్యూమినియం కిటికీలు, తలుపులు, డిజైన్లోనూ, ఇంజినీరింగ్‌లోనూ గ్లోబల్ లీడర్‌గా ఉందని అలుక్ గ్రూప్ ప్రెసిడెంట్ హెలెన్ రౌక్స్ పేర్కొన్నారు. ఈ సెంటర్లో లగ్జరీ, ప్రీమియం అల్యూమినియం కిటికీలు, తలుపులను అందుబాటులో ఉంచామన్నారు. తమ నూతన డిజైన్లు ఇంటికి మరింత అందాన్ని తెస్తాయన్నారు.



గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం

- మంత్రి సబితా ఇంద్రారెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని విద్యాశాఖ మంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. గురువారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల కేంద్రంలో రూ.కోటి వ్యయంతో పిడబ్ల్యుడి రోడ్డు నుంచి చేవెళ్ల గ్రామం వరకు బిటి రోడ్డు నిర్మాణ పనులు, ఆలూరు గ్రామం నుంచి న్యాలట క్రాస్ రోడ్డు వరకు రూ. 4.50 కోట్ల నిధులతో రోడ్డు నిర్మాణ పనులకు చేవెళ్ల ఎంపి రంజిత్ రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్యతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సిఎం కెసిఆర్ మానస పుత్రిక పల్లె ప్రగతితో గ్రామాలు అభివృద్ధి చెంది, స్వచ్ఛతకు నిలయాలుగా మారాయని తెలిపారు. తెలంగాణ పల్లెలకు జాతీయ స్థాయిలో అవార్డులు రావడమే అందుకు నిదర్శనమన్నారు. రాష్ట్రంలో రూ.12,769 గ్రామ పంచాయతీల్లో ట్రాక్టర్లు, ట్రాలీలు, ట్యాంకర్లను సమకూర్చి, నర్సరీలు, డంపింగ్ యార్డులు, శ్మశాన వాటికలు, పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో రూ.1329.73 కోట్ల వ్యయంతో శ్మశాన వాటికలు నిర్మించారన్నారు. అలాగే, రైతుల కోసం రూ.535.44 కోట్ల వ్యయంతో 2601 రైతువేదికలు నిర్మించినట్టు తెలిపారు. ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇళ్లు నిర్మించుకోవడం కోసం గృహలక్ష్మి పథకం కింద రూ.మూడు లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నట్టు చెప్పారు. 24 గంటలు ఉచిత విద్యుత్, రోడ్లు, లైట్లు, తాగునీరు, డ్రయినేజీల నిర్మాణాలతో పాటు చేవెళ్ల నియోజకవర్గంలో అన్ని రంగాల అభివృద్ధికి బాటలు వేస్తున్నామన్నారు. ఇలా అనేక సంక్షేమ పథకాల ప్రవేశపెట్టి అమలు చేస్తూ, నిరుపేదలకు భరోసా కల్పిస్తున్న సిఎం కెసిఆర్‌కు ప్రజలందరూ అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి, చేవెళ్ల ఎంపిపి మల్లారి విజయలక్ష్మి రమణారెడ్డి, ఎంపిటిసి సభ్యులు యాదమ్మ, నరేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రంగారెడ్డి, వైస్ చైర్మన్ నర్సిములు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, సీనియర్ నాయకులు రమణారెడ్డి, కృష్ణారెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



అబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి

తక్షణమే ధరలను నియంత్రించాలి

- నిత్యావసర వస్తువుల ధరలతో సామాన్యుల అవస్థలు
- ధరల కట్టడిలో ప్రభుత్వాలు విఫలం
- సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలు.. ధరల నియంత్రణలో వైఫల్యాన్ని నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా గురువారం ప్రదర్శనలు తీశారు. తక్షణం ధరల పెరుగుదలను నియంత్రించాలని నేతలు డిమాండ్ చేశారు. సామాన్యులు రెండు పూటలా తినలేని దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.

నల్లగొండ జిల్లా కేంద్రంలోని సుభాష్ విగ్రహం నుంచి పెద్ద గడియారం వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి మాట్లాడారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నిత్యావసర వస్తువుల ధరలు, గ్యాస్, పెట్రోలు ధరలు సామాన్య ప్రజలకు అందుబాటులో లేకుండా పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలైన ఇళ్లు, ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, మూడెకరాల భూమి అందలేదన్నారు. సూర్యాపేట, యాదాద్రిభువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో, మోత్కూరులో ప్రదర్శన నిర్వహించారు.

మహబూబ్‌నగర్‌లో సిపిఎం జిల్లా కార్యాలయం నుంచి ప్రదర్శనగా తెలంగాణ చౌరస్తా వరకు ప్రదర్శనగా వెళ్లి ధర్నా చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమిస్తూనే బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని సిపిఎం వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ ప్రజలకు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా నుంచి రాజీవ్ చౌక్ వరకు ర్యాలీ చేపట్టారు. నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట రూరల్, కల్వకుర్తి మండల కేంద్రాల్లో నిరసన తెలిపారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో సిపిఎం కార్యాలయం నుంచి అమరవీరుల స్థూపం వరకు ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన సభలో మాజీ ఎంపి మిడియం బాబూరావు, నాయకులు మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత సంపన్నులకు కొమ్ముకాస్తూ పేదవారిపై అన్ని రకాలుగా భారాలు మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసర సరుకుల ధరలను హద్దూ అదుపు లేకుండా పెంచుతున్నారన్నారు. పేదరికంలో మగ్గుతున్న ప్రజలపై పన్నుల భారం మరింత పెంచి దారిద్ర్యంలోకి నెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అశ్వారావుపేటలో ర్యాలీ చేపట్టారు. జూలూరుపాడులో ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహనం చేశారు.

నిత్యావసరాల ధరలను వెంటనే తగ్గించాలని సిపిఎం వరంగల్ జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని వరంగల్ రోడ్డు కూడలిలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. దేశంలో 60 శాతంగా ఉన్న యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలు కరువై తీవ్ర ఇబ్బందులు పడుతోందన్నారు. హనుమకొండ అంబేద్కర్ విగ్రహం నుంచి కాళోజి జంక్షన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. మహబూబాబాద్, జనగామ జిల్లా కేంద్రాల్లో ధర్నా, రాస్తారోకో చేశారు.

మహిళల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- ఐలమ్మ ట్రస్ట్ సెక్రటరీ హైమావతి
- హెల్త్ క్యాంపును ప్రారంభించిన డిఎంహెచ్ఒ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ప్రతి మహిళా ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఐలమ్మ ట్రస్ట్ సెక్రటరీ హైమావతి అన్నారు. ఐలమ్మ 37వ వర్ధంతిని పురస్కరించుకొని హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని ఐలమ్మ భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్‌ను డిఎంహెచ్ఒ వెంకట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా హైమావతి మాట్లాడుతూ.. ఐలమ్మ ట్రస్ట్ ఏర్పడిన తర్వాత అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా మహిళల్లో ఆరోగ్య సమస్యలపై విస్తృతంగా ప్రచారం చేస్తున్నామన్నారు. ఐలమ్మ భవన్‌లో చుట్టుపక్కల పిల్లలకు కరాటే శిక్షణ ఇప్పిస్తున్నామని చెప్పారు. ముషీరాబాద్‌లో ఎక్కువగా మురికివాడలు ఉండటం, పరిసర ప్రాంతాలు చెత్తాచెదారంతో నిండిపోవడం, మహిళలకు, చిన్నారులకు సరైన అవగాహన లేకపోవడంతో తీవ్ర ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని తెలిపారు. మహిళల్లో హిమోగ్లోబిన్ శాతం తక్కువ ఉండటంతో రక్తహీనత, కండరాల నొప్పిలాంటి సమస్యలు వస్తున్నాయన్నారు. హిమోగ్లోబిన్ రక్తహీనతను అధిగమించి సంపూర్ణ ఆరోగ్యంగా ఉండే మహిళలకు ఐలమ్మ ట్రస్టు ద్వారా బహుమతులు ప్రదానం చేస్తున్నామన్నారు. తద్వారా మహిళలు వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తారని ఆకాంక్షించారు. నిత్యావసర వస్తువుల ధరలు తీవ్ర స్థాయిలో పెరగడంతో సరైన పోషకాహారం అందడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విచ్చలవిడిగా మద్యాన్ని అనుమతించడంతో యువత తాగుడుకు బానిసలవుతూ విచక్షణ కోల్పోయి నేరాలకు పాల్పడుతున్నారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మద్యాన్ని పూర్తిస్థాయిలో నిషేధించి ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్యం అందే విధంగా ప్రభుత్వ ఆస్పత్రులను మెరుగుపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐలమ్మ ట్రస్ట్ కోశాధికారి ఆశాలత, జ్యోతి, అరుణ జ్యోతి, ఇందిర, కవిత తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్‌బోర్డు భూమిలో నర్సరీ మొక్కలు

- అడ్డుకున్న గ్రామస్తులను దూషించిన అటవీ అధికారి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఎస్ఐ ఎస్‌కె మస్తాన్

ఇద్దరు వ్యక్తులను దూషిస్తూ బెదిరించిన విషయంలో అటవీ అధికారిపై బుధవారం కేసు నమోదు చేసినట్టు ములుగు జిల్లా పస్రా ఎస్ఐ ఎస్‌కే మస్తాన్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. చల్వాయి గ్రామంలో వక్ఫ్ బోర్డ్‌కు చెందిన నాలుగు ఎకరాల భూమిలో ఫారెస్ట్ అధికారి తేజవత్ దిప్‌లాల్ అక్రమంగా నర్సరీ మొక్కలు దించారు. అదే గ్రామానికి చెందిన జహరుద్దీన్, షఫీలమ్ గమనించి అడ్డుకోగా దీప్‌లాల్ వారిని ఇష్టం వచ్చినట్టు తిట్టి ఎస్‌టి అట్రాసిటీ కేసులు పెడతానని బెదిరించారు. దాంతో బాధితులు పస్రా పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించి అధికారిపై ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

పొట్టకూటి కోసం వచ్చి ప్రాణం కోల్పోయారు

- ఐచర్ వాహనం ఢీకొని తండ్రీకొడుకులు మృతి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

బతుకుదెరువు కోసం ఏడేళ్ల కొడుకుతో కలిసి ఊరుకాని ఊరికి వలస వచ్చారు. ఒక్కగానొక్క కొడుకును కంటికి రెప్పలా కాపాడుకుంటూ భార్యాభర్తలిద్దరూ సంవత్సర కాలంగా ఓ వ్యక్తి వద్ద పశువుల కాపరిగా ఉంటూ జీవనం సాగించారు. కొంత డబ్బు చేతికి రావడంతో స్వగ్రామానికి వెళ్దామని బయల్దేరారు. బస్టాండ్‌లో బస్ కోసం ఎదురుచూస్తున్న క్రమంలో ఐచర్ వాహనం వారిపైకి దూసుకురావడంతో తండ్రీకొడుకులు అక్కడికక్కడే ప్రాణం కోల్పోయారు. తల్లికి స్వల్పగాయాలయ్యాయి. ఈ విషాద ఘటన మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని కలమడుగు బస్టాప్ వద్ద గురువారం జరిగింది. బస్టాప్ వద్ద కొడుకుతో కలిసి భార్యాభర్తలు నిల్చొని ఉండగా అతివేగంగా వచ్చిన ఐచర్ వాహనం విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టి ప్రయాణికులపైకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో తండ్రీకొడుకులు జోగు సాయికుమార్(37), జోగు లక్ష్మణ్(7) అక్కడికక్కడే మృతిచెందారు. తల్లి మంజులకు స్వల్ప గాయాలయ్యాయి. ఐచర్ నాగ్‌పూర్ నుంచి కొయంబత్తూర్‌కు దారం లోడ్‌తో జగిత్యాల వైపు వెళ్తోంది. మద్యం మత్తులో ఉన్న డ్రైవర్ అతివేగంగా వాహనాన్ని నడపడంతో మూలమలుపు వద్ద అదుపు తప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టి బస్టాప్‌లో ఉన్న ప్రయాణికులపైకి దూసుకెళ్లి బోల్తాపడింది. డ్రైవర్‌తో పాటు క్లీనర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మృతిచెందిన తండ్రీకొడుకులు మెదక్ జిల్లా అనంతారం గ్రామానికి చెందిన వారు. భర్తను.. కొడుకును కోల్పోయిన ఆ తల్లి రోదన మిన్నంటింది. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ సతీష్ తెలిపారు.

పాలమూరు జిల్లా ప్రజల కల సాకారం

- అద్భుతమైన పర్యాటక ప్రదేశాలుగా కొల్లాపూర్, అచ్చంపేట
- పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతలకు 16న సిఎం ప్రారంభోత్సవం
- ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న పాలమూరు ప్రజల కలలు సెప్టెంబర్ 16న సాకారం కాబోతున్నాయని ఆబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సెప్టెంబర్ 16వ తేదీన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు చేతుల మీదుగా పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలంలో ప్రారంభోత్సవం చేస్తారని చెప్పారు. అక్కడ బహిరంగ సభ కోసం పరిశీలించడానికి గురువారం కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్‌తో కలిసి మంత్రి కొల్లాపూర్, నార్లాపూర్ వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి మాట్లాడుతూ.. సమైక్య రాష్ట్రంలో కృష్ణా నది పాలమూరు గుండా ప్రవహిస్తున్నప్పటికిని తాగడానికి గుక్కెడు నీళ్ళు కరువయ్యేదన్నారు. అప్పటి పాలకులను అడిగితే.. నది కిందికి ఉంటే మీ పాలమూరు గడ్డ మీద ఉన్నది.. నీళ్ళు ఎలా వస్తాయి అని హేళన చేసేవారు అన్నారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఉద్యమ సమయంలో అలంపూర్ వద్ద పాలమూరు గోస చూసి కన్నీరు పెట్టుకున్నారని గుర్తు చేశారు. ఇప్పుడు సాంకేతిక పరిజ్ఞానంతో ప్రపంచంలోనే అత్యంత పెద్ద మోటార్లు పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతలకు ఏర్పాటు చేసి నీళ్లను ఎత్తిపోసేవిధంగా ఏర్పాట్లు చేసినట్టు చెప్పారు. సెప్టెంబర్ 16వ తేదీన నార్లాపూర్ కంట్రోల్ రూం వద్ద స్విచ్ ఆన్ చేసి ఇంటేక్ వద్ద కృష్ణమ్మకు పూలు చల్లనున్నారని వెల్లడించారు. దీంతో ఉమ్మడి పాలమూరు జిల్లాతోపాటు రంగారెడ్డి, నల్లగొండ జిల్లాలో భూములు సస్యశ్యామలం అవుతాయని చెప్పారు. కొల్లాపూర్, అచ్చంపేట పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి అవుతాయన్నారు.

మెడికవర్‌లో తొలి అధునాతన రోబో డావిన్సీ రోబో మెషీన్

- అందుబాటులోకి తెచ్చిన హాస్పిటల్

ప్రజాశక్తి-హైదరాబాద్

నగరంలోని మల్టీస్పెషాలిటీ హెల్త్‌కేర్ చెయిన్ మెడికవర్ హాస్పిటల్స్ నగరంలోని మొట్ట మొదటి రోబోటిక్ ఇన్స్టిట్యూట్‌లో అధునాతన రోబో- డావిన్సీ రోబో మెషీన్‌ను అందు బాటులోకి తెచ్చింది. శస్త్ర చికిత్స విధానాలను సమూలంగా మార్చేందుకు ఉద్దేశించిన ఈ అధునాతన యంత్రాన్ని చిన జీయర్ స్వామీజీ ప్రారంభించారు. అత్యాధునిక మౌలిక సదుపాయాలు కలిగిన మెడికవర్ హాస్పిటల్ వైద్య సదుపాయాలకు ఇది జోడింపు అని మెడికవర్ హాస్పిటల్స్ సిఎండి డాక్టర్ అనిల్ కృష్ణ తెలిపారు. ఈ రోబో సహాయంతో అతి చిన్న కోతతో సర్జరీ విజయవంతంగా చేయవచ్చన్నారు. డావిన్సీ రోబో సహాయంతో అతి సూక్ష్మ, విభాగాలు, ఖాళీలలోనూ సర్జరీలను ఖచ్చితంగా నిర్వహించవచ్చన్నారు. తమ హాస్పిటల్ సాధిస్తున్న పురోగతిలో ఇదో మరో మైలురాయన్నారు. దీని వల్ల రోగి మరింత వేగంగా కోలుకోవచ్చన్నారు.

ఇ-సిగరెట్లు విక్రయిస్తున్న నిందితుల అరెస్ట్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

హైదరాబాద్‌లో వివిధ ప్రాంతాల్లో విద్యార్థులనే లక్ష్యంగా చేసుకుని ఇ-సిగరెట్లను విక్రయిస్తున్న నిందితులను ఎస్ఒటి పోలీసులు అరెస్టు చేసి, రాయదుర్గం పోలీసులకు అప్పగించారు. ఎస్ఒటి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కోల్‌కత, ముంబయి నుంచి కొరియర్ ద్వారా ఈ-సిగరెట్లు తెప్పిస్తున్న మాధవ్, 63 మంది కళాశాల విద్యార్థులకు విక్రయించారు. పంజాగుట్టలోని అమిటీ కళాశాల, శంకర్‌పల్లిలోని ఇక్ఫాయ్, ఐబిఎస్ బాచుపల్లిలోని మహీంద్ర విశ్వవిద్యాలయం, కొండాపూర్‌లోని సంక్రీత్ కళాశాల, షేక్‌పేట్‌లోని ఆకర్ష్ ఇన్‌స్టిట్యూట్, పటాన్‌చెరులోని గీతం కళాశాలలో కొంత మంది విద్యార్థులకు సరఫరా చేస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. అమిటీ కళాశాలకు చెందిన అచ్యుత గౌతమ్ సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు ఈ-సిగరెట్లు విక్రయిస్తున్నట్టు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. మరో 71 మంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు ఈ-సిగరెట్లు విక్రయించినట్టు గుర్తించారు. ఈ కేసును రాయదుర్గం పోలీసులు దర్యాప్తు చేశారు.

అధికారం కోసం మతాల మధ్య చిచ్చు

- సిఎల్‌పి నాయకుడు మల్లు భట్టి విక్రమార్క
- సరూర్‌నగర్‌లో పాదయాత్ర

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

దేశాన్ని పాలిస్తున్న బిజెపి అధికారం కోసం మతాల మధ్య, కులాల మధ్య చిచ్చు పెట్టి లబ్ది పొందాలని చూస్తోందని సిఎల్‌పి నాయకుడు మల్లు బట్టి విక్రమార్క అన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర గురువారం నాటికి ఏడాది పూర్తయిన సందర్భంగా కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో మైదరాబాద్ సరూర్‌నగర్‌లో నిర్వహించిన పాదయాత్రలో భట్టి విక్రమార్క, పిసిసి ప్రచార కమిటీ చైర్మెన్ మధుయాష్కి గౌడ్, మహేశ్వరం నియోజకవర్గం సీనియర్ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు. ముందుగా సరూర్‌నగర్ డివిజన్ అంబేద్కర్‌నగర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అక్కడి నుంచి ఎన్‌టిఆర్ నగర్‌లోని రాజీవ్ గాంధీ విగ్రహం వరకు పాదయాత్ర నిర్వహించారు.

అనంతరం సభలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లడం కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. ఈ దేశం అనేక మతాలు, కులాలు, విభిన్న సంస్కృతులు, ప్రాంతాలతో కూడిందని చెప్పారు. ఇక్కడ పుట్టిన ప్రతి బిడ్డా.. ప్రతి మతానికి సంబంధించిన వాళ్లు భారతీయులే అని చెప్పారు. అయితే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి.. కేవలం అధికారం.. ఓట్ల కోసం మతాల పేరు చెప్పి ప్రజల మధ్య చిచ్చుపెట్టి వారిని విడగొట్టి లబ్దిపొందాలని చూస్తోందని విమర్శించారు. ఈ దేశ నిర్మాణం ఉన్నతంగా జరగాలని కాంగ్రెస్ పార్టీ కోరుకుంటోందని చెప్పారు. వనరులు, సంపద అందరికీ సమానంగా పంచాలన్నారు. బహుళ జాతి సంస్థల కోసం ఆలోచన చేస్తున్నారే తప్ప దేశ ప్రజల కోసం బిజెపి ఆలోచన చేయట్లేదన్నారు. మధుయాష్కీ మాట్లాడుతూ.. రాష్ట్రంలో సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీలు ఏ ఒక్కటీ అమలు కాలేదన్నారు. మరోసారి మోసం చేసేందుకే కెసిఆర్ దొంగ హామీలు ఇస్తున్నారని తెలిపారు. పార్టీ మారిన నాయకులు స్వార్థం కోసం మారారు తప్ప అభివృద్ధి కోసం కాదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కోదండరెడ్డి, మల్‌రెడ్డి రాంరెడ్డి, చిగురింత నరసింహారెడ్డి, పిసిసి సెక్రెటరీ యేలేటి అమరేందర్ రెడ్డి, ఎనుగు జంగా రెడ్డి, బంగారు బాబు, చిలుక ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రలో మాట్లాడుతున్న భట్టి విక్రమార్క

పరాయి పాలన ఒక శాపం.. స్వపరిపాలన ఒక వరం

- మంత్రి నిరంజన్‌రెడ్డి ట్వీట్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల ప్రారంభంతో పాలమూరు జిల్లా ప్రజల చిరకాల వాంఛ నెరవేరబోతోందని, ఈ ప్రాంతమంతా సస్యశ్యామలం కాబోతున్నదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. పరాయి పాలన పాలమూరు ప్రజలకు ఒక శాపంగా మారితే.. స్వపరిపాలన ఇక్కడి ప్రజలకు ఒక వరంగా మారిందని ఆయన గురువారం ట్వీట్ చేశారు. ఈ ప్రాంత నేతల బానిస మనస్తత్వం, వెన్నెముక లేని తనం పాలమూరు ప్రజలకు శాపంగా నిలిచిందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం పాలమూరు - రంగారెడ్డి అని మంత్రి పేర్కొన్నారు. పాలమూరు ప్రాజెక్టు ముందుకు సాగకుండా ప్రతిపక్షాలు అనేక అవరోధాలు కల్పించాయన్నారు. సిఎం కెసిఆర్ సరైన వ్యూహంతో రాజ్యాంగబద్ధంగా అనుమతులు సాధించారని గుర్తు చేశారు. రూ. 25 వేల కోట్లతో ప్రాజెక్టు పూర్తి చేసుకుంటున్నామని చెప్పారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు వెట్‌రన్ ఈ నెల 16న సిఎం కెసిఆర్ ప్రారంభించనున్నారు. 70 ఏళ్ల గోసకు పదేళ్ల పాలనతో పరిష్కారం లభించిందని నిరంజన్ రెడ్డి ట్వీట్‌లో పేర్కొన్నారు.

ఏడుపాయల సాక్షిగా..

మెదక్ బిఆర్ఎస్‌లో వీధి కొట్లాట

- ఎమ్మెల్యే పద్మ భర్త దేవేందర్‌రెడ్డి టార్గెట్‌గా ఆరోపణలు
- వనదుర్గామాత సాక్షిగా ప్రమాణాల పరంపర
- వివాదానికి దారి తీసిన ఇఒ అత్యుత్సాహం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

బిఆర్ఎస్‌లో గ్రూపు రాజకీయాల తంతు ముదిరిపాకాన పడింది. మెదక్ ఎమ్మెల్యే పద్మకు మూడోసారి టికెట్ ఇవ్వడంతో ఆ పార్టీలోని కొందరు నాయకులు సిఎం జాబితా ప్రకటించిన రోజు నుంచే అసమ్మతి గళం వినిపిస్తున్నారు. ఆమె అభ్యర్థిత్వాన్ని మార్చాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. అసమ్మతి గళం వినిపిస్తున్న నాయకులంతా ఏడాది క్రితం వరకు పద్మాదేవేందర్‌రెడ్డి ముఖ్య అనుచరులుగా పనిచేశారు. నియోజకవర్గంలో మైనంపల్లి హనుమంతరావు కొడుకు రోహిత్ సేవా కార్యక్రమాల పేరిట ఎంట్రీ ఇవ్వడంతో పద్మాదేవేందర్‌రెడ్డి పట్ల అసంతృప్తిగా ఉన్న నాయకులంతా మైనంపల్లికి దగ్గరయ్యారు. మైనంపల్లి రోహిత్‌కే టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వచ్చారు. సిఎం మాత్రం పద్మకే టికెట్ ప్రకటించడంతో అసమ్మతి గ్రూపు మరింత దూరమైంది. పద్మాదేవేందర్‌రెడ్డి వర్సెస్ మైనంపల్లి ఆధిపత్య పోరు రచ్చకెక్కింది.

పోట్లాటకు వేదికైన ఏడుపాయల దేవాలయం

మెదక్ పట్టణ సమీపంలో ఉన్న ఏడుపాయల వనదుర్గాభవానీ దేవాలయం కేంద్రంగా బిఆర్ఎస్‌లో రెండు గ్రూపుల మధ్య కొట్లాట నడుస్తోంది. దేవాలయానికి సంబంధించిన రూ.రెండు కోట్ల విలువైన బంగారం, వంద కిలోల వెండి హుండీలో భక్తులు వేశారు. రెండేళ్ల క్రితం హుండీలో వేసిన ఆభరణాలను కరిగించేందుకు తరలించిన విషయం వివాదంగా మారింది. ఇఒ శ్రీనివాసరావు పాలక మండలికి చెప్పకుండా తరలించడం, బ్యాంకు సమయం దాటిపోవడంతో తన ఇంటికి తీసుకెళ్లడంతో ఏదో తప్పు జరిగిందనే అనుమానాలు వ్యక్తమయ్యాయి. బంగారం, వెండి ఆభరణాల విషయంలో తప్పు జరిగినట్టు నిర్ధారణ కాకపోయినా దాన్ని బిఆర్ఎస్‌లోని అసమ్మతి నాయకులు ఆసరా చేసుకుని ఈవోపై ఆరోపణలు చేశారు. దేవాలయంలో పనులు చేయకున్నా బిల్లులు తీసుకున్నారంటూ ఆరోపణలు చేస్తూనే ఇఒకు ఎమ్మెల్యే భర్త దేవేందర్‌రెడ్డికి లింకు పెడుతూ ఆరోపణలు చేశారు. సిఎం ఆఫీస్ నుంచి పైరవీ చేసి ఈవోను దేవేందర్‌రెడ్డి కాపాడుకొస్తూ అవినీతిని ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. దేవేందర్‌రెడ్డి అవినీతి చేయలేదని నిరూపించుకునేందుకు అమ్మవారి వద్దకొచ్చి ప్రమాణం చేసి చెప్పాలని సవాల్ విసిరారు. సవాల్‌ను స్వీకరించిన దాంతో దేవేందర్‌రెడ్డి.. ఏడుపాయల నదిలో స్నానం చేసి దేవాలయంలో పూజలు చేశారు. ప్రమాణ పూర్వకంగా తాను ఎలాంటి అవినీతి చేయలేదని, దేవాలయ ఆభరణాల గురించి తెల్వదని ప్రకటించారు. దేవాలయం పెద్దది అయినందున అసిస్టెంట్ కమిషనర్ స్థాయి ఈవో కావాలని తానే పాలక మండలికి చెప్పి తీర్మానం చేయించి దేవాదాయ శాఖలో ఇచ్చినట్టు తెలిపారు. ఎసి స్థాయి అధికారి రావాలని కోరిన తాను.. ఇఒను ఎందుకు కాపాడుతానని స్పష్టం చేశారు. ఆ తర్వాత అసమ్మతి నాయకులు వందలాది మంది మద్దతుదారులతో దేవాలయం వద్దకు చేరుకున్నారు. పసుపు బట్టలు ధరించి అమ్మవారి ముందు దేవేందర్‌రెడ్డి చేసిన అవినీతికి సంబంధించిన కొన్ని ఆధారాలంటూ అక్కడ పెట్టారు. ఆయన సంగతి అమ్మవారే చూసుకుంటారంటూ రాజకీయంగా సవాళు విసిరారు. పద్మను మార్చకపోతే తాము బిఆర్ఎస్‌లోనే కొనసాగుతూ ఒకరం రెబల్‌గా పోటీ చేస్తామని ప్రకటించారు.

నేను ఎలాంటి అవినీతీ చేయలేదని ప్రమాణం చేస్తున్న దేవేందర్‌రెడ్డి

మైనంపల్లి వర్సెస్ పద్మాదేవేందర్‌రెడ్డి

మెదక్‌లో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి వర్సెస్ మల్కాజిగిరి బిఆర్ఎస్ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మాంతారావు మధ్య వార్ నడుస్తోంది. ఇద్దరూ మెదక్‌కు చెందిన నాయకులు ఒకే పార్టీలో వేర్వేరు జిల్లాల నుంచి ఎమ్మెల్యేగా ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో మెదక్ నుంచి తన కొడుకు రోహిత్‌క్ టికెట్ ఇవ్వాలని హన్మంతరావు పట్టుపట్టారు. సిఎం మాత్రం పద్మకే టికెట్ ఇవ్వడంతో తీవ్ర స్థాయిలో మంత్రి హరీశ్‌రావుపై విమర్శలు చేసిన మైనంపల్లి ప్రస్తుతం మెదక్‌లో దేవేందర్‌రెడ్డిని టార్గెట్ చేశారు.

అసమ్మదీయులంతా ఒకప్పుడు దేవేందర్‌రెడ్డి అనుచరులే

మెదక్ నియోజకవర్గంలో బిఆర్ఎస్‌లో అసమ్మతి గళం వినిపిస్తున్న అసమ్మదీయులంతా ఏడాది క్రితం ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ముఖ్య అనుచరులే కావడం విశేషం. ఎమ్మెల్యే పిఆర్ఒగా చేసిన అడ్వకేట్ జీవన్‌రావు, పాపన్నపేట ఎంపిపి ప్రశాంతరెడ్డి, చిన్న శంకరంపేట సర్పంచ్ రాజిరెడ్డి, రామాయంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ గంగా నరేందర్ మరికొందరు చాలా కాలం పాటు పద్మదేవేందర్‌రెడ్డి అనుచరులుగా పనిచేశారు. పదవులు, కాంట్రాక్టులు, భూముల వ్యవహారాల్లో తేడాలు రావడంతో వీరంతా ఒక్కొక్కరుగా దేవేందర్‌రెడ్డికి దూరమవుతూ వచ్చారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యేను కాదని బయటపడలేదు. మైనంపల్లి రోహిత్ నియోజకవర్గంపై కేంద్రీకరించి పనిచేయడంతో అసంతృప్తితో ఉన్న వాళ్లంతా ఒక్కసారిగా దేవేందర్‌రెడ్డిపై ఆరోపణలకు దిగారు. కోనాపూర్ సొసైటీలో రూ.2.50 కోట్ల అవినీతి జరిగిందని, చిన్న శంకరంపేటలో భూముల అక్రమాలకు పాల్పడుతున్నారంటూ దేవేందర్‌రెడ్డిపై విమర్శలు చేస్తూ వచ్చారు. తాజాగా ఏడుపాయల ఆభరణాల వ్యవహారంతో మరింత రచ్చ రచ్చ అయ్యింది.

గోడ కూలి ముగ్గురు కూలీలు దుర్మరణం

- మరో ఘటనలో భవనం పైనుంచి పడి బాలుడు మృతి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

నిర్మాణంలో ఉన్న భవనం ఆరో అంతస్థుపై ఉన్న గోడ కూలడంతో కిందపడి ముగ్గురు కూలీలు దుర్మరణం చెందారు. ఈ ఘటన హైదరాబాద్ కెపిహెచ్‌బి పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..

హైదర్‌నగర్ డివిజన్ అడ్డగుట్టలో దాసరి సంతోష్, దాసరి శ్రీరామ్ 668 గజాలలో భవనం నిర్మాణం చేపట్టారు. కూకట్‌పల్లి జిహెచ్ఎంసి అధికారులు స్టిల్ట్ ప్లస్ ఐదు అంతస్థుల నిర్మాణానికి అనుమతులు ఇచ్చారు. అయితే, అనుమతులు లేకుండా ఆరో అంతస్థ కూడా నిర్మించారు. ఈ క్రమంలో స్లాబుపైన ప్రహరీ కడుతున్న క్రమంలో గురువారం పక్కకు ఒరిగిన గోడ ఒక్కసారిగా అక్కడ పనిచేస్తున్న ఒడిషా రాష్ట్రానికి చెందిన కూలీలపై కూలింది. దాంతో ఐదుగురు కూలీలు కిందకు పడిపోయారు. ఈ ఘటనలో సంతోష్(23), సోనీ(19) అక్కడికక్కడే ప్రాణం కోల్పోయారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా వారిని ఆస్పత్రికి తరలిస్తుండగా సోనియా బద్నాయక్(18) చనిపోయాడు. మిగతా ఇద్దరు బలరాం, బుధ బద్నాయక్‌లో ఒకరికి తీవ్ర గాయాలు కాగా, మరొకరు స్వల్పంగా గాయపడ్డారు. వారిని దగ్గరలోని ప్రతిమ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కెపిహెచ్‌బి పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. స్థలానికి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ చేరుకొని వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. డబ్బు సంపాదన యావలో పడి అనుమతులకు మించి భవన నిర్మాణాలు చేపడుతున్న వారి పై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

మరో ఘటనలో బాలుడు..

మూడో అంతస్థుపై నుంచి ప్రమాదవశాత్తు కింద పడి బాలుడు మృతిచెందాడు. ఈ ఘటన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాసూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. సూరారం రాజీవ్ గృహకల్పలో నివాసం ఉంటున్న కనకరత్నం కుమారుడు తులసినాథ్ (10) సమీపంలోని పాఠశాలలో చదువుతున్నాడు. గురువారం కృష్ణాష్టమి సెలవు కావడంతో ఇంటి దగ్గర ఉన్న బాలుడు స్నేహితులతో కలిసి 29వ బ్లాక్ 3వ అంతస్థులో ఆడుకుంటున్నాడు. ప్రమాదవశాత్తు కాలు జారి కింద పడటంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. తండ్రి ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న సూరారం పోలీసులు.. బాలుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు సిఐ వెంకటేశ్వరరావు తెలిపారు.